# పత్రికా ప్రకటన

**తేది: 12.08.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. వర్శిటీ ఎన్‌టిఆర్ విగ్రహం ఎదుట బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులతో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ రహితంగా సమాజాన్ని మారుస్తామని వర్శిటీ వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య తుమ్మల రామకృష్ణ మాట్లాడుతూ... ఈ నాడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం చాలా విలువైలందన్నారు. 75 ఏళ్ళ క్రితం స్వాతంత్ర్యం లేని రోజుల్లో దేశం ఎలా ఉండేదో మనమందరం తెలుసుకోవాలని సూచించారు. గరిమెళ్ళ సత్యనారాయణ 'మాకొద్దీ తెల్లదొర పాలన' అని సుదీర్ఘమైన గేయాన్ని రాసినట్లు తెలిపారు. దాదాపు 164 చరణాలతో సుదీర్ఘమైన గేయాన్ని ఆంగ్ల పాలన ఎంద దుర్మార్గంగా ఉందో, దేశాన్ని తెల్ల దొరలు ఎలా కొల్లగొట్లారో వివరించారన్నారు. వ్యసనాలకు గురికాకుండా క్రమశిక్షణతో భారతదేశమంతటా ఉంటామని ప్రతిజ్ఞా చేయించే కార్యక్రమంలో భాగంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్రతిజ్ఞలతో భాగంగా సమాజం, కుటుంబం, స్నేహితులను మాత్రమే కాకుండా ప్రతి ఒక్కరినీ డ్రగ్స్ రహితంగా మారుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు తెలిపారు. భారతదేశాన్ని డ్రగ్ ఫ్రీగా మార్చడానికి కలిసి ప్రతిజ్ఞ చేయాలని, భారతదేశాన్ని డ్రగ్ రహితంగా మార్చేందుకు నా సామర్థ్యాన్ని అన్ని విధాలా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య అక్యూటర్ బాబు, డీఈఈ అనిల్ కుమార్ రెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.





